పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)
MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS
Department of Municipal Administration & Urban Development, GoAP

నుండి.
పి. చిన్న తాతయ్య
మిషన్ డైరెక్టర్, మెప్మా,
గుంటూరు, ఆంధ్రప్రదేశ్.

వరకు.
అందరు ప్రాజెక్టు డైరెక్టర్ లకు,
ప్రాజెక్ట్ ఆఫీసర్, వీ.ఎం.సి.

**లేఖ నెం. 2922 / మెప్మా / డి / 2016, తేది: 07-04-2017**

విషయం:- మెప్మా- మరియు పేదరిక నిర్మూలనలో విద్య పాత్ర – ఫౌండేషన్ కోర్స్ - విద్యార్థులకు వారి తల్లి తండ్రులకు అవగాహన – గురించి.

సూచిక: - 1). లేఖ ఆర్.ఓ.సి. నెం: 2922 / MEPMA / D1 / 2016, తేది: 07/12/2016
2). లేఖ ఆర్.ఓ.సి. నెం: 2922 / MEPMA / D1 / 2016, తేది: 24/03/2017
3). లేఖ ఆర్.ఓ.సి. నెం: 2922 / MEPMA / D1 / 2016, తేది: 31/03/2017

***

మెప్మా ఆధ్వర్యంలో పేదరిక నిర్మూలనలో విద్య పాత్ర,మరియు ఫౌండేషన్ కోర్స్ ఆవశ్యకత, ఇంగ్లీష్ మీడియం యొక్క అవసరం మునిసిపల్ పాఠశాలలలో నూతన ప్రవేశాలను పెంపొందింప చేయుటకు సంబంధించి పేద విద్యార్థులకు మరియు వారి తల్లి తండ్రులకు అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయవలెనని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా వచ్చే విద్య సంవత్సరం మన సంఘాలలోని వారి పిల్లలు (విద్యార్థులు ) ఎకువ శాతం పురపాలక పాఠశాలలలో చదివించే విధంగా, దానితోపాటు ఇంగ్లీష్ మీడియం యొక్క ఆవశ్యకత మరియు దాని అవసరం తెలియచేయుటకు, ఫౌండేషన్ కోర్స్ యొక్క లాభాలను కలిపించడానికి విలు పడును. ఇందు మూలంగా పేదరిక నిర్మూలనలో భాగంగా భావిష్యత్ లో పోటీ పడే ఈ సమాజంలో అవకాశాలు ఉపయోగించుకోవచ్చును అందువలన సూచిక ఒకటి మరియు రెండు ప్రకారం పేదరిక నిర్మూలనలో విద్య పాత్ర పై పేద విద్యార్థులకు మరియు వారి తల్లి తండ్రులకు అవగాహన కల్పించే నిమిత్తం గుంటూరు లోని మహిళా ప్రాంగణములో ప్రముఖ విద్యావేత్తలు మరియు ఫౌండేషన్ కోర్స్ అధికారుల సమక్షంలో మహిళా సంఘ సభ్యుల నుంచి 1:3 నిష్పత్తిలో సామాజిక కార్యకర్తల (CRPs) ఎంపిక జరిగింది. అదే విధంగా సూచిక 3 ప్రకారం ఎంపికైన సామాజిక కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం కూడా జరిగింది.

అందువలన పధక సంచాలకులు అందరు మీ జిల్లాలలోని పురపాలక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల యొక్క పూర్తి వివరాలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నుండి DMC (IB) / TMC/ TPRO ల ద్వార సోమవారం లోపు సేకరించి, ఆ వివరాలను CO వారిగా మరియు RP వారిగా పంపిణి చేసి మగళవారం నుండి అనగా ది 11-04-2017 నుండి ఎడ్యుకేషన్ CRP వారి ద్వార ఉదయం ఒక అవగాహన సదస్సు మరియు సాయంత్రం సమయాలలో మరొక అవగాహన సదస్సు ఏర్పాటు చేయవలెను, ఈ సదస్సులో ఇంగ్లీష్ మీడియం యొక్క ప్రాముఖ్యతను, పురపాలక పాఠశాల ప్రాధాన్యతను మరియు ఉపాధ్యాయుల యొక్క నైపుణ్యత సంఘ సభ్యులకు వారి పిల్లలకు తెలియజెయ్యాలి. దీనికొరకు CO పరిధిలో పురపాలక పాఠశాలలో చదువుచున్న విద్యార్థులు వారి తల్లి తండ్రులతో పాటు ఇతర సంఘ సభ్యులను కూడా కనీసం 50 మంది సభ్యులకు తక్కువ కాకుండా సమావేశాలు ఏర్పాటుచేసి "**పేదరిక నిర్మూలనలో విద్య పాత్ర**" అవగాహన సదస్సులు నిర్వహించి, ఈ సదస్సు సమయం 2గంటలు తక్కువ కాకుండా నిర్వహిచావలెను. ఈ అవగాహన కార్యక్రమం విజయవంతం కావాలంటే RP లు సంఘ సభ్యులకు, అప్రాంతంలో విద్యార్థులకు మరియు వారి తల్లి తండ్రులకు 1లేదా 2 రోజుల ముదుగా సమాచారం అందిచవలెను. నూతన ప్రవేశాలు (తరగతి 1వ మరియు 6వ) పెంపొందించుటకు మెప్మా CRP మరియు సిబ్బంది ఫౌండేషన్ కోర్స్ సిబ్బందికి తగిన సహాయ సహాకారాలు అందించాలి. అంతే

కాకుండా పురపాలక పాఠశాల ఉపాధ్యాయులకు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు మధ్య సమన్వయ కర్తగా మెప్మా CRP లు వ్యవహరించాలి.

**CO మరియు ఎడ్యుకేషన్ CRP లు చేయవలసిన విధులు :**

1. ప్రతిరోజు 2 అవగాహన సదస్సులతో పాటు 15 కుటుంబాలతో వ్యక్తిగతంగా కలసి పేదరిక నిర్మూలనలో విద్య పాత్ర, ఇంగ్లీష్ మీడియం అవసరంము మరియు పురపాలక పాఠశాలల పైన వారి అభిప్రాయాలు తెలుసుకోవాలి.
2. ప్రతి కుటుంబం దగ్గర మీవద్ధ వున దరఖాస్తులను పూర్తి చెయ్యాలి. అలా పూర్తిచేసిన దరఖాస్తులను అదే రోజు సాయంత్రం లేదా మరుసటి రోజు ఉదయం TMC లేదా PD గారు మరియు మునిసిపల్ కమిషనర్ గారి చే గుర్తించబడిన అధికారి వారికి అందజేయవలెను.
3. పేదరిక నిర్మూలనలో విద్య పాత్ర దాని యొక్క ఆవశ్యకత, ఇంగ్లీష్ మీడియం యొక్క అవసరము తెలియజేసే విధంగా ప్లెక్సి బ్యానర్ ఏర్పాటు చెయ్యాలి మరియు కరపత్రాలను తప్పని సరిగా పంపిణి చెయ్యాలి. (నమున కరపత్రాలను జతచేయటం జరిగినది )
4. విద్యార్థుల యొక్క అడ్మిషన్ లకు సంభందించిన దరఖాస్తులను వెంట తీసుకెళ్ళి మునిసిపల్ కమిషనర్ మరియు సభందిత అధికారులకు అడ్మిషన్ లనందు సహకరించవలెను.
5. CO వారి యొక్క ట్యాబ్ ల ద్వారా లేదా సెల్ ఫోను ద్వారా ఈ కార్యక్రమానికి సంభందించిన సంఘ సమావేశాల పోటోలను మెప్మా వెబ్ సైట్ నందు అప్ లోడ్ చెయ్యవలెను. అలా చేస్తేనే ధృవికరిచబడును.

అందువలన పథక సంచాలకులు అందరు పేదరిక నిర్మూలనలో విద్య పాత్ర మరియు ఇంగ్లీష్ మీడియం అవసరాన్ని మన సంఘ సభ్యులందరికీ, పేద విద్యార్థులకు మరియు వారి తల్లి తండ్రులకు అర్ధమయ్యే విధంగా చర్యలు తీసుకోగలరు. దీనికి సంబంధించి మన సంస్థ సిబ్బందితో పాటు కొత్తగా ఎంపికైన ఎడ్యుకేషన్ CRPలు మరియు సమాఖ్య RPలు ఫౌండేషన్ కోర్సు సిబ్బందికి సహకరించే విధంగా చర్యలు తీసుకో గలరు. చెక్ లిస్టులు మరియు కరపత్రాలను పథక సంచాలకులు అవసరమైన మేరకు ముద్రించుకో గలరు. అలాగే CO లను కొత్తగా ఎంపికైన ఎడ్యుకేషన్ CRPలను ఇతర సిబ్బందితో ఒక రోజు ముందుగా సమావేశం ఏర్పాటు చేసి వారి యొక్క విధి విదానాలను వివరించవలెను. CRPలకు రోజుకు రెండు సదస్సులు నిర్వహించి 15 కుటుంబాలతో వ్యక్తి గతంగా కలిసిన రోజున మాత్రమే రూ:175/-చెలించబడును, ఈ మొత్తం చెల్లించే ముందు CRP ల బ్యాంకు ఖాత వివరాలను సేకరించి (DBT) NEFT/RTGs ద్వారా చెలించవలెను విద్యార్థుల నూతన ప్రవేశం కొరకు దరఖాస్తులను సంభందిత మునిసిపల్ కమీషనర్ నుండి పొందగలరు. ఈ కార్యక్రమాన్ని 11-04-2017 నుండి ఏప్రిల్ నెలాఖరు వరకు తప్పని సరిగా జరిగే విధంగా చర్యలు తీసుకో గలరు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఖర్చులు మరియు పని చేసిన రోజున చెల్లించబడే రూ. 175/- SM&ID నిధుల నుండి చెల్లించి ఫౌండేషన్ కోర్స్ నిధులు వచ్చిన తరువాత వాటిని తిరిగి SM&ID నిధులలో జమ చేయగలరు.

ఇట్లు

సం/- శ్రీ. పి. చిన్న తాతయ్య

మిషన్ డైరెక్టర్,మెప్మా

**జత చేయునవి:** చెక్ లిస్టు, కరపత్రం

నకలు:

శ్రీయుత డి.ఎం.ఏ., గోరంట్ల, గుంటూరు వారికి.

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)
Mission for Elimination of Poverty in Municipal Areas
Department of Municipal Administration & Urban Development, GoAP

# కుటుంబ విద్యా సమాచారం

స్థలము: తేది: సమయం:

1. తండ్రి / సంరక్షకుని పేరు: ________________________
2. తల్లి పేరు : ________________________
3. ఫోన్ నెంబరు : ______________
4. కుమారుడు / కుమార్తె వివరములు (విద్యార్థులైనచో)

క్రమ సంఖ్య పేరు: తరగతి: మీడియం

1)

2)

3)

5. చదువుతున్న పాఠశాల పేరు: _________________
6. మున్సిపల్ పాఠశాల కానిచో కారణాలు:

__________________________________________________

7. ఇంగ్లీష్ మీడియం కానిచో ఇప్పుడు

ఇంగ్లీష్ మీడియంలోనికి మారుటకు అనుకూలమా అవును / కాదు

8. అనుకూలం కానిచో కారణం: _______________________________________

__________________________________________________

9. మధ్యాహ్న భోజనం పాఠశాలలోనే చేస్తారా: అవును / కాదు
10. పాఠశాలలో చెయ్యక పోయినచో కారణం: ________________________________
11. ఇతర విషములు ఏవైన చెప్పదలుచుకోన్నచో: ______________________________

__________________________________________________

విద్యార్థి సంతకం తల్లి / తండ్రి / సంరక్షకుని సంతకం

# విద్య ద్వారానే పేదరిక నిర్మూలన

అక్షర క్రమంలోనే కాకుండా అక్షరాస్యతలో కూడా ఆంధ్రప్రదేశ్ ను అగ్ర స్థానంలో నిలపడమే ధ్యేయంగా ఈనాడు మునిసిపల్ పాఠశాలలు పని చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది 'ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం – 2009' నేపధ్యంలో ప్రతి పిల్ల వాడికి నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాల్సిన గురుతరమైన బాధ్యత ఈనాడు ఉపాధ్యాయులు స్వీకరించారు. ప్రతి మానవునికి అవసరమైన ప్రధానమైన వనరు 'విద్య' అని భావించి విద్యా శాఖను మానవ వనరుల అభివృద్ధి శాఖగా గుర్తించి రాష్ట్ర బడ్జెట్ లో విద్యకు కూడా సముచితమైన ప్రాధాన్యాన్ని ఇవ్వడం జరిగింది. పేదరికాన్ని అధికమించాలన్నా సమాజములో సముచిత స్థానం పొందాలన్నా విద్య చాలా అవసరం.

ప్రధానంగా పట్టణ ప్రాంతాలలో ఇబ్బడి ముబ్బడిగా పెరిగి పోతున్న ప్రైవేటు పాఠశాలల మాయాజాలానికి ఆకర్షితులై సంపాదించిన కొద్దిపాటి డబ్బును పోగొట్టుకొని చిన్నాభిన్నమవుతున్న పేదవారి బ్రతుకుల్లో ఆశా దీపాన్ని వెలిగించడానికి ఈనాటి పుర, నగర పాలక పాఠశాలలు అనేక నూతన కార్యక్రమాలతో సిద్ధమవుతున్నాయి.

చక్కని గాలి, వెలుతురు ఉన్న విశాలమైన తరగతి గదులు సువిశాలమైన ఆటస్థలాలు అధునాతనమైన అన్ని వసతులు సౌకర్యాలతో అనుభవజ్ఞులైన అన్ని అర్హతలు మెండుగా కలిగిన ఉపాధ్యాయులు కలిగి ఉన్న మునిసిపల్ పాఠశాలలను కాదని ప్రైవేటు పాఠశాలలకు వెళ్ళవలసిన ఆవశ్యకత ఎంతవరకు ఉంది ? అనేది ఈనాడు తల్లిదండ్రులు ఆలోచించుకో వలసిన తరుణం ఆసన్నమైంది. ఒక్కో తరగతికి ఒక్కో ఉపాధ్యాయుడు ఉండే విధంగా ప్రతి పాఠశాలలో కనీసం '5' గురు ఉపాధ్యాయులు ఉండే విధంగా సర్దుబాటు కోసం ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి.

విభిన్న జాతీయ స్థాయి పోటి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని '6' వ తరగతి నుండి కెరీర్ ఫౌండేషన్ కోర్స్ ప్రారంభించబడి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి (All round development) ధ్యేయంగా పుర, నగర పాలక పాఠశాలలోని ఉపాధ్యాయులు సిద్ధమయ్యారు. ప్రపంచీకరణ, అభివృద్ధి చెందుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ద్వారా గ్లోబల్ విలేజ్ అనే భావన వలన అన్ని రాష్ట్రాలలో, అన్ని దేశాలలో ఆంగ్ల భాష బోధన తప్పనిసరి అవుతున్నది. పాఠశాల విద్య అనంతరం చదివే కోర్సులన్నీ (Inter, Degree, Polytechnic, ITI, IIIT etc.) ఆంగ్ల మాధ్యమం లోనే ఉన్న నేపధ్యములో పోటీ పరీక్షలన్నీ ఆంగ్లములోనే ఉన్నతరుణంలో అత్యధికులైన తల్లిదండ్రుల అభీష్టం ఆంగ్ల మాధ్యమం పై ఉన్నందున అన్ని పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశ పెట్టడం జరుగు తున్నది.

ఆంగ్ల మాధ్యమమైనా, తెలుగు మాధ్యమమైనా విద్యార్థి చదవ వలసిన విషయాలు (Subjects) అన్ని సమానమే. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ అందరికి సమానమే గణితం ఏ మీడియం ఐనా ఒక్కటే. సైన్స్ మరియు సోషల్ సబ్జెక్టులు విద్యార్థి కొద్దిగా కష్ట పడితే చాలు. 10 వ తరగతి విద్యార్థి ఇంగ్లీష్ మీడియం లో చదివితే తదనంతర ఉన్నత విద్యాభ్యాసం నల్లేరుపై నడకే అవుతుంది. ఇవన్నీ ఆలోచించి ఈనాడు పురపాలక శాఖ ఆంగ్ల మాధ్యమాన్ని, కెరీర్ ఫౌండేషన్ కోర్స్ ను (CFC), అడ్వాన్స్డ్ ఫౌండేషన్ కోర్స్ (AFC) ను ప్రారంభించి పేద విద్యార్థులకు విద్యతో పాటు జాతీయ పోటీ పరీక్షలలో కూడా పాల్గొనే విధంగా గుణాత్మక విద్యను అందించడానికి సమాయత్తమైంది.

**మునిసిపల్ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలను ఒకసారి పోల్చి చూస్తే:**

| అంశము | మునిసిపల్ పాఠశాల | ప్రైవేట్ పాఠశాల |
|---|---|---|
| ఫీజులు | ఉచిత బోధన, ఎలాంటి ఫీజులు వసూలు చెయ్యరు. | వేలకు వేల రూపాయలు |
| అర్హులైన ఉపాధ్యాయులు | డి.ఎస్.సి. పోటీ పరీక్షలలో ఫస్ట్ ర్యాంకర్లు | డి.ఎస్.సి. లో సెలెక్ట్ కాని వారు |
| తరగతి గదులు | గాలి వెలుతురూ వచ్చే చక్కని భవనాలు | ఇరుకుగా ఉండే అపార్ట్మెంట్స్ |
| విద్యార్థుల సంఖ్య | తరగతికి తక్కువ సంఖ్యలో | పరిమితి లేదు |
| ఆట స్థలాలు | సువిశాలమైన ఆట స్థలాలు, పరికరాలు | ఆట స్థలాలు ఉండవు |
| ఉపాధ్యాయులు | శాశ్వత నియామకం | తాత్కాలికం |
| బోధనా విధానం | వత్తిడి లేదు | విపరీతమైన వత్తిడి |
| పుస్తకాలు | ఉచితం | వేల రూపాయలు |
| మధ్యాహ్న భోజనం | ఉచితం | లేదు |
| యూనిఫారం | ఉచితంగా రెండు జతలు | తల్లిదండ్రులు భరిస్తారు |
| ఇతర ఖర్చులు (పిక్నిక్స్, ఫంక్షన్లు మొ॥) | లేవు | వేలాది రూపాయలు |
| వ్యక్తిత్వము | విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి | మార్కులకే పరిమితమైన వ్యక్తిత్వ అభివృద్ధి. |

ఈ రకంగా విద్యకోసం పేద మధ్య తరగతి వర్గాల వారు అప్పులు చేసి ప్రైవేటు పాఠశాలలో చేర్చడం కన్నా అన్ని వసతులు ఉన్న మునిసిపల్ పాఠశాలలో చేర్చడం వలన ఎంతో ఉపయోగం ఉంటుంది అనవసర వ్యయం తప్పుతుంది.

ఈ విద్యా సంవత్సరం నుండి అన్నీ మునిసిపల్ పాఠశాలలలో ఆంగ్ల మాధ్యమంతో పాటు డిజిటల్ తరగతి గదుల నిర్వహణ, గణితం, సైన్సు భాషా ప్రయోగ శాలలు, మెరుగైన అన్ని రకాల వసతులు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రతి పిల్లవానికి నాణ్యమైన విద్యను అందించడం ద్వారా పేదరికాన్ని పోగొట్ట వచ్చు అని ప్రభుత్వం భావిస్తుంది.